# సీతా కళ్యాణ వైభోగమే

**రచన:** శ్రీ త్యాగరాజ స్వామి
**తాళం:** ఝంపె తాళం

**రాగం:** శంకరాభరణం
**క్రియలు:** 10

**పల్లవి:** సీతా కళ్యాణ వైభోగమే |
రామ కళ్యాణ వైభోగమే ||

**చరణం-1:** పవనజ స్తుతి పాత్ర పావన చరిత్ర |
రవి సోమ వర నేత్ర రమణీయ గాత్ర|| } -2
|| సీతా ||

**చరణం-2:** భక్త జన పరిపాల భరిత శర జాల |
భుక్తి ముక్తి-ద లీల భూ-దేవ పాల || } -2
|| సీతా ||

**చరణం-3:** పామరాసుర భీమ పరిపూర్ణ కామ |
శ్యామ జగదభిరామ సాకేత ధామ || } -2
|| సీతా ||

**చరణం-4:** సర్వ లోకాధార సమరైక ధీర |
గర్వ మానస దూర కనకనగ ధీర || } -2
|| సీతా ||

**చరణం-5:** నిగమాగమ విహార నిరుపమ శరీర |
నగ ధరాఘ విదార నత లోకాధార || } -2
|| సీతా ||

**చరణం-6:** పరమేశ నుత గీత భవ జలధి పోత |
తరణి కుల సంజాత త్యాగరాజ నుత || } -2
|| సీతా ||

వైభోగమే..... వైభోగమే.....